PRAJASAKTI Regd.No. APTEL/2013/62701

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Ongole, Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam and Ananthapuramu

సంపుటి : 10 సంచిక :160 | ఒంగోలు, ఆదివారం 4 డిసెంబర్ 2022 | 6 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Ongole, Sunday 4 December 2022 | Rs

రైల్వేలకు రికార్డు స్థాయిలో ఆదాయం

- ప్రయాణికుల ద్వారా ఆర్జన 76 శాతం పెరుగుదల
- కోవిడ్ మునుపటి స్థాయికి రెవెన్యూ

లోపలి పేజీలో..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నేడు పౌరసన్మానం



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం పౌరసన్మానం చేయనుంది. పర్యటనలో భాగంగా విజయవాడకు ఆదివారం చేరుకోనున్న ముర్ము అక్కడ నుంచి నేరుగా పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌కు వెళతారు. పౌరసన్మానం అనంతరం రాజ్‌భవన్లో గౌరవ విందు స్వీకరించి విశాఖపట్నం వెళ్లనున్నారు. మధ్యాహ్నం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ గన్నవరం ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలుకుతారు. సాయంత్రం విశాఖలో నేవీడే ఉత్సవాల్లో పాల్గొని, అక్కడ నుండి తిరుపతికి చేరుకుంటారు. సోమవారం తిరుమలలో దర్శనం అనంతరం ఢిల్లీ బయలుదేరి వెళతారు.


అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు మొదలైంది

- పదేళ్ల లోపు సర్వీసు ఉంటే ఇంటికే
- ప్రభుత్వ రహస్య ఆదేశాలు
- ఆందోళనలో 2.40 లక్షల మంది

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు ప్రారంభమైంది. పదేళ్ల లోపు సర్వీసు ఉన్న వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గుట్టుచప్పుడు కాకుండా ఆదేశాలను జారీ చేసింది. ఈ మేరకు నవంబర్ 28వ తేదినే ప్రభుత్వం అన్ని శాఖలకు ఉత్తర్వులు పంపినట్లు సమాచారం. పై నుండి అందిన ఆదేశాల అమలుకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో శనివారం ఈ విషయం రాష్ట్ర వ్యాపస్తంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులలో కలకలం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పదేళ్లలోపు సర్వీసు ఉన్న 2.40 మంది ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. ఏ రోజైనా తమ ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఆశించిన వీరందరూ ఇప్పుడు తమ భవిష్యత్తు ఏమవుతుందోనన్న ఆందోళనలో చిక్కుకున్నారు.

ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు తీరుస్తామని జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. 'సమాన పనికి-సమాన వేతనం' ప్రాతిపదికన న్యాయం చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇటీవల ఒడిషా ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుందరినీ క్రమబద్ధీకరించడం, భవిష్యతు_లో అటువంటి నియమాకాల ను చేసేది లేదని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లోనూ ఆశలు నెలకొన్నాయి. దీనికి తగ్గట్టుగానే పదేళ్ల సర్వీసు నిండిన వారినందరినీ క్రమబద్ధ కరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందంటూ వార్తలు కూడా వచ్చాయి. అయితే, ఆచరణలో జరిగింది దానికి భిన్నం. పదేళ్లలోపు సర్వీసు ఉన్న వారిని ఇళ్లకు పంపాలని నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పదేళ్లకన్నా ఎక్కువ సర్వీసు ఉన్న వారిలో కూడా భవిష్యత్తులో తమ పరిస్థితి ఏమవుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.



// CONFIDENTIAL //

DIRECTORATE OF WORKS ACCOUNTS
AP, IBRAHIMPATNAM, VIJAYAWADA

Memo No.DWA/AP/IBM/Sn.II/A.1/2022-23/ 232 Dated: .12.2022

Sub:- Outsourcing personnel – Outsourcing personnel working in Works Accounts Department - Discontinuation of the services immediately – Instructions issued – Reg.

Ref:- e-office Computer No.1845498 dt.28.11.2022.

*****

It is informed that Government through reference cited have issued instructions to discontinue the services of outsourcing personnel ie., DEOs/Typist/Junior Assistant working in Works Accounts Department of all those who have less than 10 years of service with immediate effect.

All the JDWAs/PAOs/APAOs are directed to discontinue the services of the outsourcing personnel ie., DEOs / Typists / working in their offices who have rendered less than 10 years of services (list enclosed) immediately and report compliance.

Director of Works Accounts
AP, Ibrahimpatnam, Vijayawada

ఎవరెవరిపై వేటు...?

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం నాలుగు రకాల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వేటు పడనుంది. వీరిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, అటెండర్లు ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ఈ విధులు నిర్వహిస్తూ పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేయని వారిని గుర్తించే ప్రక్రియ ప్రారంభమైంది. క్షేత్రస్థాయి నుండి సమాచారం అందిన తరువాత ఏ శాఖకు సంబంధించి ఆ శాఖ విడివిడిగా తొలగింపు ఆదేశాలను జారీ చేయనుందని సమాచారం. శనివారం 'డైరక్టరేట్ ఆఫ్ వర్క్స్ అక్కౌంట్స్' ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులలో 'ప్రభుత్వం నుండి ఆదేశాల ప్రకారం పది సంవత్సరాలు పూర్తి కానివారినందరిని తక్షణమే సర్వీసు నుండి నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని జెడిడబ్ల్యుఎలను, పిఎఓలను ఆదేశించారు. ఈ మేరకు తొలగించిన వారిలో మూడు సంవత్సరాల నుండి 8 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీసును పూర్తి చేసిన వారు కూడా ఉన్నారు. పది సంవత్సరాల సర్వీసుకు ఒక్క రోజు తక్కువైనా నిలిపివేయక తప్పదని అధికారులు అంటున్నారు.

విభజన అనంతరం 90 వేల మంది

సమైక్య రాష్ట్ర విభజన అనంతరం 90 వేల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా రిక్రూట్ అయ్యారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రిక్రూట్ మెంట్ కోసం ఏకంగా 'ఆప్కాస్' అనే వ్యవస్థను తీసుకొచ్చింది. దీని ద్వారా రాష్ట్ర కేంద్రంతోపాటు జిల్లాలో కూడా నియామకాలు చేసింది.వీరందరుకూడా తమ ఉద్యోగాలు రెగ్యులర్ అవుతాయని ఆశిస్తూ ఉన్నారు. తాజా ఉత్తర్వులు వీరికి శరాఘాతంగా మారాయి. వీరికి రూ.16 వేల నుంచి రూ.23 వేలలోపు స్వల్ప జీతాలు ఇస్తున్నారు. వీరిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు.

ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి : ఎవి నాగేశ్వరరావు

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 'ఏ ఒక్క ఉద్యోగిని తొలగించం' సమానపనికి సమాన వేతనం' 'ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తాం' అని ప్రతిపక్ష నాయకునిగా జగన్‌మోహన్‌రెడ్డి హామీనిచ్చి, నేడు అందుకు భిన్నంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూ ఆదేశాలు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఉన్న ఉద్యోగులను తొలగించేందుకు ప్రయత్నిస్తుండటం తగదన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో జోక్యం చేసుకుని ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.



మహాసభలో మాట్లాడుతున్న డిఎస్‌ఎంఎం ప్రధాన కార్యదర్శి రామచంద్ర డోమ్

హక్కుల పరిరక్షణ కోసం ఐక్యపోరాటాలు

- డిఎస్‌ఎంఎం పిలుపు
- ఆజాదీ లేదు.. అమృతోత్సవం ఎలా అని ప్రశ్న
- ప్రారంభమైన మూడవ అఖిల భారత మహాసభ

పాట్నా : కేంద్ర ప్రభుత్వం అజాదీ అమృతోత్సవాలు నిర్వహిస్తున్న సమయంలోనూ దేశ వ్యాప్తంగా దళితులపై పెద్ద ఎత్తున దాడులు కొనసాగుతున్నాయని దళిత శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్‌ఎంఎం) పేర్కొంది. దాడులను తిప్పికొట్టడంతో పాటు, రాజ్యాంగం ఇచ్చిన కనీస హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చింది. బీహార్లోని బెగుసరాయ్‌లో డిఎస్‌ఎంఎం మూడవ అఖిల భారత మహాసభ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతం ప్రారంభమైన ప్రతినిధుల సభలో 'దళితులపై దాడులు, అత్యాచార సంఘటనలు దేశ వ్యాప్తంగా పెరుగుతున్నాయి. రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు నోచుకోలేని పరిస్థితి అనేక రాష్ట్రాలలో ఉంది. ఆజాదీనే లేకపోతే అమృతోత్సవం ఎలా?' అని డిఎస్‌ఎంఎం ప్రధాన కార్యదర్శి రామచంద్ర డోమ్ ప్రశ్నించారు. అంతకుముందు మహాసభ జరుగుతున్న దినకర్‌భవన్ వద్ద సంఘ పతకాన్ని డిఎస్‌ఎంఎం అధ్యక్షులు కె.రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. అమర వీరుల స్థూపానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమరవీరులకు జోహార్లు చెబుతూ చేసిన నినాదాలతోనూ, పాడిన పాటలతోనూ ఆ ప్రాంతం మారుమ్రోగింది. కుల వివక్షను అంతం చేసి, అంతరాలను రూపు మాపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధులు ఈ సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రారంభమైన ప్రతినిధుల సభలో రాధాకృష్ణన్ అధ్యక్షవర్గాన్ని, స్టీరింగ్ కమిటీని, తీర్మానాల కమిటీని ప్రతిపాదించగా, ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. క్షేత్ర స్థాయి నుండి ఎన్నికైన 325 మంది ప్రతినిధులు మహాసభకు హాజరుకాగా, ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చిన వారు 23 మంది మిగతా 2లో

బిజెపి హటావో దేశ్ బచావో

- డిఎస్‌ఎంఎం సౌహార్ధ సభలో ఏచూరి

లోపలి పేజీలో..

ప్రజాశక్తి

ఆదివారం 4 డిసెంబర్ 2022 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

బండరాళ్ల టిప్పర్లతో
బెంబేలు



ఒంగోలులో బండరాళ్లతో వెళుతున్న టిప్పర్



టిప్పర్ ఢీకొనడంతో గాయపడ్డ వ్యక్తులు (ఫైల్)

- ఒంగోలు నడిబొడ్డు నుంచి భారీగా రామాయపట్నానికి..
- మంగమూరు రోడ్డులో ఇద్దరు యువకులపైకి వెళ్లిన టిప్పర్లు
- పాలకపక్ష పెద్ద నేత కాంట్రాక్టర్ కావడంతో పోలీసుల మౌనం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

చీమకుర్తి నుంచి ఒంగోలు నగరం నడిబొడ్డు గుండా రామాయపట్నం పోర్టుకు వెళుతున్న టిప్పర్లు జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. వందలాది టిప్పర్లు పగటి పూట గ్రానైట్ డంప్‌ను తరలిస్తున్నాయి. పెద్దపెద్ద రాళ్లను వేసుకొని చీమకుర్తి నుంచి బయలు దేరుతున్న ఈ టిప్పర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకూ వెళుతూనే ఉన్నాయి. రోజుకు 200 ట్రిప్పులకు పైగానే పోతున్నాయి. కర్నూలు రోడ్డు గుండా నగరంలోకి వచ్చి ఫ్లైఓవర్ బ్రిడ్జి కిందగా నగరంలోని పాత జాతీయరహదారి ద్వారా రామాయపట్నానికి పోతున్నాయి. వీటి వల్ల నగరంలో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ల నుంచి రాళ్లు కింద పడుతున్నాయి. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. రాత్రింబవళ్లూ వీటిని తరలిస్తున్నం దున డ్రైవర్లకు విశ్రాంతి లేదు. దీంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. శుక్రవారం నాడు ▶ 2లో



మృతిచెందిన వెంకటేశ్వర్లు, సుజాత

రోడ్డుప్రమాదంలో భార్యాభర్తలు మృతి 3లో ▲

నెల రోజుల్లో పూర్తిస్థాయిలో ట్రామాకేర్ సేవలు

రోడ్ సేఫ్టీ సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్ 3లో ▲

'దొంగ నోట్ల' ముఠా అరెస్టు

- పోలీసుల అదుపులో ముగ్గురు..
- ముద్రించే మిషన్ కూడా స్వాధీనం

ప్రజాశక్తి-పంగులూరు

దొంగ నోట్లు ముద్రించే ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన పంగులూరులో శనివారం కలకలం రేపింది. గ్రామంలో దొంగ నోట్లు ముద్రించే మిషన్‌తో పాటు ముగ్గురు వ్యక్తులను శుక్రవారం రాత్రి విజయవాడకు చెందిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు తీసుకెళ్లారు. రేణింగవరం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా, గుడివాడలో దొంగ నోట్లు మారుస్తూ.. ఒక వ్యక్తి పోలీసులకు దొరికాడు. అతని దొంగ నోట్ల ముఠా సభ్యుల వివరాలు తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని తీసుకొని శుక్రవారం రాత్రి పంగులూరుకు వచ్చారు. అతను చెప్పిన వివరాల మేరకు.. పంగులూరు గ్రామంలో ఇద్దరిని, పక్కనే ఉన్న ఆరికట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. పంగులూరులోని ఒక ఇంటిలో ఉంచిన దొంగ నోట్లు ముద్రించే యంత్రాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని తీసుకొని పోయినట్లు తెలిసింది. పంగులూరులో ముద్రించి బయటికి తీసుకెళ్లి చలామణి చేస్తున్నారా.. లేక ఇక్కడ కూడా ముద్రించాలని కొత్త మిషన్ తీసుకొచ్చారా.. అన్న విషయం ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల కాలంలో పంగులూరులో ఉన్న ఏటీఎంలలో కూడా దొంగ నోట్లు వస్తున్నట్లు కొంతమంది చెబుతున్నారు. దీన్ని బట్టి ఈ ప్రాంతంలో దొంగ నోట్లు చలామణి ఎక్కువగా జరుగుతున్నట్లు ప్రజల భావిస్తున్నారు.

ఉన్నత లక్ష్యాలకు
వైకల్యాన్ని అడ్డుగా భావించొద్దు

- కలెక్టర్ దినేష్ కుమార్
- ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



వికలాంగులకు ల్యాప్‌ట్యాప్ అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి అంగవైకల్యాన్ని అడ్డుగా భావించరాదని కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రకాశం భవనంలోని స్పందన హాలులో శనివారం నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, సమానత్వం వంటి లక్ష్యాలతో 2016లో చట్టం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ వికలాంగులకు సహాయం చేయడం చాలా అవసరమని, దీని ద్వారా సమానత్వం ఏర్పడుతుందన్నారు. వాలంటీర్ల ద్వారా సర్వే చేయిస్తున్నామని, గ్రామాలలో ఎంత మంది వికలాంగులు ఉన్నారు, వారి విద్యార్హతలు, ఉద్యోగం చేస్తున్నారా? లేదా? అనే అంశాలను సేకరిస్తున్నామన్నారు. ఈ సర్వే వారికి ఉద్యోగం, ఉపాధి కల్పించడానికి ఉపయోగపడుతుందన్నారు. వీరికి ▶ 2లో

బండరాళ్ల టిప్పర్లతో బెంబేలు

(మొదటిపేజీ తరువాయి)

మంగమూరురోడ్డులో మోటారు సైకిల్‌పై నిదానంగా వెళుతున్న ఇద్దరు యువకులను టిప్పర్ ఢీకొట్టింది. నడిరోడ్డుపైనే ఈ ప్రమాదం జరిగింది. ఇద్దరు యువకులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డా తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. ఇలా అనేక చోట్ల ఈ టిప్పర్ల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది. దీంతో ఈ టిప్పర్ల వల్ల ఎప్పుడు ముప్పు వస్తుందోనన్న ఆందోళన కూడా పెరుగుతోంది. పెద్దపెద్ద రాళ్లతో వెళుతున్నాయి. వాటికి దగ్గరగా వెళ్లేవారిపై ఎప్పుడుపడతాయో కూడా తెలియడం లేదు. భారీ శబ్ధంతో వేగంగా వస్తున్నాయి. ఎవరైనా అడ్డువస్తే వెంటనే ఆగే పరిస్థితి కూడా లేదు. అంత సులువుగా ఇవి కంట్రోల్ కూడా కావు. భారీ లోడుతో వస్తున్నాయి. బ్రేకులు వేసినా ఆగవని జనం చెబుతున్నారు. రోజుకు 200 ట్రిప్పులకు పైగానే గ్రానైట్ డంప్‌ను తరలిస్తున్నారు. కాంట్రాక్టర్ పాలకపక్షానికి చెందిన కీలక నేత కావడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. ప్రమాదం జరిగాక ఆ ప్రాంతాన్ని పట్టణ డీఎస్పీ కూడా సందర్శించారు. పలువురు ఆయనకు టిప్పర్లను బయట గుండా తరలించాలని సూచించారు. ఏమీ చేయలేని స్థితిలో పోలీసులున్నారు. పట్టణం విస్తరించాక పాత జాతీయ రహదారి నగరం నడిబొడ్డుగా మారింది. ఇదే ఇప్పుడు పట్టణానికి కీలకంగా మారింది. పాఠశాలల బస్సులు, ఆసుపత్రి వాహనాలు, ద్విచక్రవాహనాలు ఎక్కువగా ఈ రోడ్డు నుంచే మంగమూరు రోడ్డుకు, పట్టణంలోనికి వెళుతుంటాయి. వీటి మధ్య నుంచే టిప్పర్లు వెళుతున్నాయి. పెద్ద ఎత్తున శబ్దాలతో పాటు కాలుష్యం కూడా వీటి నుంచి వస్తోంది. దుమ్ము తీవ్రత పెరిగింది. టిప్పర్ల ధాటికి రోడ్డు కూడా దెబ్బతింటోంది. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యామ్నాయాలు ఆలోచించాల్సి ఉంది. కర్నూలురోడ్డు కూడలి నుంచి మంగమ్మకాలేజీ మీదుగా కొత్త బైపాసుకు వీటిని తరలిస్తే ఈ ప్రమాదం తప్పుతుంది. వీటి నుంచి జనానికి ముప్పు తొలగుతుంది. అయితే ఈ చర్యలు చేపట్టడానికే పోలీసులు వెనుకాడుతున్నారు. జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని వీటిపై తగు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉన్నత లక్ష్యాలకు వైకల్యాన్ని అడ్డుగా భావించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

స్పెషల్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇస్తామన్నారు. పింఛను, ప్రభుత్వ పథకాలు పొందడానికి అర్హత ఉండి కూడా పొందలేని వారిని గుర్తించి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్కూలుకు వెళ్లే వయస్సు ఉన్నా అంగవైకల్యంతో బడిలో చేర కపోతే వారిని గుర్తించి భవిత కేంద్రాలలో చేర్పిస్తామన్నారు. భవిత కేంద్రాలకు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్న పిల్లలకు హెూమ్ ట్యూషన్ చెప్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. వికలాంగ ఉద్యోగుల పదోన్నతుల విషయంలో వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వీరికి సంబంధించిన జాబితాను సిద్ధం చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. జగనన్న కాలనీలలో స్థలాల కేటాయింపులలో వికలాంగులకు ముందువరుసలో కేటాయిస్తామన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని, సదరం సర్టిఫికెట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న వాటి కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామన్నారు. తనను కలవడానికి వచ్చిన వికలాంగులు మెట్లమార్గం నుండి రావడానికి పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని ర్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. 3-7 సంవత్సరాలలోపు మాటలు రాని, వినపడని పిల్లలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందిస్తున్నారని, ఈ విషయంపై వాలంటీర్లు గ్రామాలలో విస్తత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామ్ బాబు మాట్లా డుతూ చట్ట, న్యాయ పరంగా అన్యాయం జరిగితే తనను సంప్రదించాలని సూచించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ వికలాంగులపై తాను ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ పెడతానని బధిరుల కోసం తమ కుటుంబం ప్రత్యేక పాఠశాలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సంద ర్భంగా అర్హులైన 15 మంది వికలాంగులకు ల్యాప్‌టాప్‌లను, ముగ్గురికి బ్యాక్‌లాగ్ కోటాలో ఉద్యోగ నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో వయోవృద్ధులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమాధికారి జగన్నాథరావు, డిఆర్‌డిఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ టి.రవికుమార్, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, జిల్లా యువజన అధికారి కమల్ సా, డిఎస్ఏ చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం. 48/2020

ఒ.ఎస్.నెం. 79/2019

మునగా నాగేశ్వరరావు .....డి.హెచ్.ఆర్.

వర్సెస్

మునగా సాయిసుష్మా ....జె.డి.ఆర్.

వేలం ప్రకటన

పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా జె.డి.ఆర్. తాలూకు జె.డి.ఆర్. స్వాధీనానుభవములో గల ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారు తే. 19-12-2022 దినఉదయం 10-30 నుండి సాయంత్రం 5-00 గంటలలోపు బహిరంగంగా పైకోర్టు వారి షరతుల మేరకు వేలం వేయబడును. కావలసినవారు పై తేదిన పై కోర్టుకు హాజరై పాట పాడుకొనవచ్చును అని యావన్మందికి కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్థి వివరము

Prakasam District – Registration District : Markpur Sub-Registration District :: DARSI :: Mandal – District :: Revenue Village :: Darsi Gram Panchayat Limits - Sy. No. 333 an extent of Ac. 0-04 cents in N.S.P.Colony – Addanki Road – Assessment No. 8029 – Door No. 14-404/21 R.C.C. building and Vacant site bounded by :

East : 6.09 Meters Road.
South : The vacant site of Muppudi Veeraiah, **West :** The house of J. Venkata Rao ,**North :** The house of Gollapudi Venkateswara Rao

Within These boundaries total site East to **West :-** 15.24 Meters, North to **South :-** 10.51 Meters total 160.17 Meters. R.C.C. building built Area East to **West :-** 11.20 Meters, North to **South :-** 6.40 Meters, total 71.68 Meters and Electricity connection Meter and ways to ingress and egrees including bore well, Doors, Dore frames Etc.,

D.H.R. Value : Rs. 5,00,000/-
Amen Value : Rs. 15,09,000/-
Market Value : Rs. 11,25,758/-

వేలం తేదీ : 19-12-2022
F.H.D. తేది : 26-12-2022

ఇట్లు
శ్రీ వి.రంగా, B.A.,B.L.,
డి.హెచ్.ఆర్. తరుపున అడ్వకేటు
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9849567355

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A : 293/2022
In
OS : 9/2021

Tadava Venkateswarl...Petitioner/Plaintiff
Vs
1. Manchikanti Ranga Subbarayudu
2. Kassetty Koteswara Rao
.... Respondents

To,
Respondent:1
Manchikanti Ranga Subbarayudu
S/o Srinivasulu, aged: 42 years,
hindu, business, R/o D.No. 6/41.
Besthavaripeta (Village) (Mandal)
Presently residing at Bhimavarapu vari veedhi, Gandhi Road, Ongole.

పై నెంబరు దావా, వాది/పిటీషనరు, 2వ Respondent అయిన Kassetty Koteswara Rao ను దావాలో 2వ ప్రతివాదిగా చేర్చుమని Order 1, Rule 10, CPC ప్రకారం I.A 293/2022 పిటీషనును దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ పేపరు నోటీసు ద్వారా తెలియజేయడమైనది ఏమనగా 14-12-2022 వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ అడ్వకేట్ ద్వారా గానీ పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా: 14-12-2022 **శ్రీమతి ఎ.ఉషశ్రీ**
మార్కాపురం **పిటీషనర్ తరపు న్యాయవాది**
మార్కాపురం

దావా సమను CPC Order 5 Rule 1 & 5

మహారాజ శ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS 9/2021

Tadava Venkateswarlu ..Plaintiff
Vs
Manchikanti Ranga Subbarayudu
.... Defendant

To,
Defendant
Manchikanti Ranga Subbarayudu
S/o Srinivasulu, aged: 42 years,
hindu, business, R/o D.No. 6/41.
Besthavaripeta (Village) (Mandal)
Presently residing at Bhimavarapu vari veedhi, Gandhi Road, Ongole.

పై నెంబరు దావా, వాది Specific Performance of Agreement of sale deed dt. 14-06-2017 నిమిత్తం నీ మీద పై నెంబరు దావాను దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 14-12-2022వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ నీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా: 14-12-2022 **శ్రీమతి ఎ.ఉషశ్రీ**
మార్కాపురం **పిటీషనర్ తరపు న్యాయవాది**
మార్కాపురం

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్‌లో

E.P.31/2020 in 0.S.30/2006

Between.
యార్లగడ్డ రామాంజనేయులు
...డి.హెచ్.ఆర్/పిటీషనరు
And
బత్తుల సింగయ్య ....జే.డి.ఆర్/ రెస్పోండెంట్స్.

పైన నెంబర్ అమలు పిటిషను లో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తులను పై కోర్ట్ వారి ద్వారా, పై కోర్ట్ లో ది.30-12-2022 తేదీన ఉదయం గం.10.30 ని.లగాయితు బహిరంగ వేలం ద్వారా విక్రయించబడునని, ఇందుమూల ముగా యవన్మందికి తెలియ జేయుటమైనది. కావున వేలం పాటలో పాల్గొను దలచిన వారు పై కోర్ట్ లో హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్

అయిటం-1 : ప్రకాశం జిల్లా - మార్టూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు - యద్దనపూడి మండలం - పోలూరు గ్రామం- సర్వే నెంబర్ - 622 లో య.1.60 సెంట్లు మెట్ట భూమికి హద్దులు:
తూర్పు : రామిశెట్టి సుబ్బారావు. వగైరా.
దక్షిణం : గళ్ళ పోతురాజు.
పడమర: కుంచనపల్లి రామయ్య.
ఉత్తరం : సర్కార్ డొంక.
D.Hr. విలువ రూ .31,000/-
అమీనా విలువ రూ.36,000/-

అయిటం- 2. ప్రకాశం జిల్లా మార్టూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు యద్దనపూడి మండలం - పోలూరు గ్రామం - సర్వే నెంబర్ 327 లో య.0.48 సెంట్లు మెట్ట భూమికి హద్దులు :
తూర్పు : వాగు.
దక్షిణం : బత్తుల అచయ్య .
పడమర : బత్తుల సత్యనారాయణ.
ఉత్తరం : బత్తుల కోటయ్య
D.Hr. **విలువ రూ.10,000/-**
అమీనా విలువ రూ. 15,000/-
వేలం తేదీ : 30-12-2022
ఫర్దర్ హియరింగ్ : 18-01-2023
పర్చూరు.
ది.01.12.2022

// కోర్ట్ వారి ఉత్తరువుల మేరకు //
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
D.Hr తరపు అడ్వొకేట్లు.

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A : 382/2022
In
OS : 9/2021

Tadava Venkateswarlu
....Petitioner/Plaintiff
Vs
1. Manchikanti Ranga Subbarayudu
2. Kassetty Koteswara Rao
3. Chinthala Venkateswarlu
4. Perumalla Chandrasekhar
5. Varikuntla Chinna Koteswara Rao
6. Bondiga Murahari Rao
.... Respondents

To,
Respondent:1
Manchikanti Ranga Subbarayudu
S/o Srinivasulu, aged: 42 years,
hindu, business, R/o D.No. 6/41.
Besthavaripeta (Village) (Mandal)
Presently residing at Bhimavarapu vari veedhi, Gandhi Road, Ongole.

పై నెంబరు దావా, వాది/పిటీషనరు, 3 నుండి 6 రెస్పాండెంట్లు అయిన 3, చింతల వెంకటేశ్వర్లు, 4. పెరుమాళ్ల చంద్రశేఖర్, 5. వరికుంట్ల చిన్న కోటేశ్వరరావు, 6. బొందిగ మురహరిరావులను దావాలో 3 నుండి 6 ప్రతివాదులుగా చేర్చుమని Order 1, Rule 10, CPC ప్రకారం I.A 382/2022 పిటీషనును దాఖలు చేసినందున ఇందు విషయమై నీకు పలుమార్లు నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ పేపరు నోటీసు ద్వారా తెలియజేయడమైనది ఏమనగా 14-12-2022 వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ అడ్వకేట్ ద్వారా గానీ పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి అనుమతితో)

వాయిదా: 14-12-2022 **శ్రీమతి ఎ.ఉషశ్రీ**
మార్కాపురం **పిటీషనర్ తరపు న్యాయవాది**
మార్కాపురం

అన్ని స్థానాల్లో వైసిపి గెలవాలి: మంత్రి సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని ఎనిమిది స్థానాల్లో వైసిపి గెలవాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడిగా జంకె వెంకటరెడ్డి నియమితులు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు స్థానిక జవహర్ నగర్ కాలనీలో జంకె వెంకటరెడ్డిని తన నివాసంలో కలిసి అభినందించారు. మచ్చలేని మంచి వ్యక్తి జంకె వెంకటరెడ్డి అని, ఆయన సారథ్యంలో వైసిపి వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిచేలా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ పరిస్థితిపై ఇద్దరూ చర్చించారు.

ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-టంగుటూరు

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి హెచ్చరించారు. శనివారం మండలంలోని మల్లవరప్పాడు గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష సర్వేలో భాగంగా డ్రాఫ్ట్ మ్యాపింగ్ ప్రక్రియ, సర్వే రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యం అత్యంత అధ్వానంగా ఉండటంతో పాటు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటాన్ని గమనించిన డిపిఒ సదరు పంచాయతీ కార్యదర్శి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మురుగు కాలువలలో కనీసం పూడిక కూడా తీయకుండా ఉండడం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి షేక్ జాన్ బాషాకు డీపీఓ మెమో జారీ చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం నిర్వహణ పట్ల పంచాయతీ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, మండల స్థాయి అధికారులు కూడా తరచూ వీటిపై పర్యవేక్షణ జరపాలని డీపీఓ నారాయణరెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నర్రా జగదీష్ బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



మల్లవరప్పాడులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఓ నారాయణరెడ్డి

లారీని ఢీ కొట్టిన కారు

బిటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని కందుకూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన శనివారం ముందు వెళుతున్న లారీని కారు ఢీకొనడంతో బీటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. చెన్నైలో ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న గౌతమ్ సొంత ఊరైన గుంటూరుకు వెళ్లడానికి కారులో బయలుదేరాడు. నిద్రమత్తులో ఉన్న గౌతమ్ కారులో వేగంగా వస్తూ ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టాడు. గౌతమ్‌కు తీవ్ర గాయాలు కావడంతో జాతీయ రహదారి అంబులెన్స్‌లో ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రికి తరలించారు. ముందు వెళ్తున్న లారీని వెనకనుంచి కారుతో ఢీకొట్టడం వల్ల కారు సగం వైపు లారీ వెనకాల ఇరుక్కుపోయింది. హైవే పెట్రోలింగ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గౌతమ్‌ను ఆసుపత్రికి తరలించారు. బ్రిడ్జి మీద ఉన్న కారును, లారీని సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంజనీరింగ్ చదువుతున్న గౌతమ్ సెలవుల కారణంగా సొంత గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరగడంతో గుంటూరు నుంచి కుటుంబ సభ్యులు వచ్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌతమ్ వద్దకు చేరుకున్నారు. గౌతమ్‌కు తీవ్ర గాయాలయ్యాయని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సేవా కార్యక్రమాలకు 'రోటరీ' చేయూత

ప్రజాశక్తి-చీరాల టౌన్

సేవా కార్యక్రమాలలో రోటరీ అన్నివేళలా ముందంజలో ఉంటుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబురావు అన్నారు. శనివారం స్థానిక ఎన్ఆర్అండ్ పిఎం హైస్కూల్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు అమర వీరాంజనేయులు జన్మదినం సందర్భంగా కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా విటల్ నగర్‌లో ఉన్న స్థానిక చైతన్య మనోవికాస కేంద్రానికి 25 కేజీల రైస్ బ్యాగ్‌ను అందించడంతోపాటు రోటరీ సేవా కార్యక్రమాలకు డాక్టర్ ఐ బాబురావు రూ.5 వేల నగదును అందజేశారు. సమాజంలో నేటి తరం యువత అందరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమవంతు సాయంగా చేయూతను అందించి తోటి వారికి సహాయ పడాలని సూచించారు కార్యక్రమంలో అమర వీరాంజనేయులు సుభాషిణి, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, శ్రీరామ్ రమేష్, డివి సురేష్, కెవి సుబ్బారావు, డేగల తిరుపతిరావు, గుర్రం బదిరి, చింత రమేష్, ఎంఎస్, డిఎఎన్ లాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-నాగులప్పలపాడు

ఆర్‌టిసి బస్సు ఢీకొని యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని చదలవాడ పశుక్షేత్రం వద్ద జరిగింది. వివరాల ప్రకారం నిడమానూరు గ్రామానికి చెందిన ఎస్‌కె ఆసిఫ్ భవణ నిర్మాణ కార్మికుడు పనుల నిమిత్తం ఒంగోలు వెళుతూ ముందు వెళుతున్న ఆర్‌టిసి బస్సును అతివేగంగా వెనక నుంచి ఢీకొనడంతో ఆసిఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. వివరాల్లోకెళ్తే కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీకి చెందిన రాపూరి వెంకటేశ్వర్లు(60) తన భార్య సుజాత (51)తో కలిసి పామూరు నుండి చేపలు తీసుకొని.. ఆదివారం నాడు అమ్ముకునేందుకు మోటార్‌సైకిల్‌పై కనిగిరికి వస్తున్నారు. కనిగిరి మండలం, మాచవరం దగ్గర ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనక భాగంలో ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని యడవల్లి సమీపంలో జరిగింది. వివరాల ప్రకారం నంద్యాల జిల్లా సున్నిపెంటకు చెందిన షేక్ రసూల్ మియా దోర్నాల నుంచి ఆత్మకూరుకు ఆటోలో బయలు దేరాడు. ఈ క్రమంలో వెనుక నుంచి కర్నాటకు చెందిన తుఫాను వాహనం క్రాస్ చేసే సమయంలో ఆటోలో సైడ్ కూర్చున్న వ్యక్తికి తగలడంతో అతను జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో క్షతగాత్రుడిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తేల్చారు. ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెలు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న కృష్ణచైతన్య

అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసమే..

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ కోసమే ప్రభుత్వం మూడు రాజధానులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం ఎమ్మెల్యే అన్నా నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ఒకేచోట కేంద్రీకృతమైతే వేర్పాటువాద పోరాటాలు తలెత్తే ప్రమాదం ఉందని, అన్ని ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేసేందుకు మూడు రాజధానులను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు ఇతర పార్టీలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. జిల్లాలోని దొనకొండలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ కూడా గత ప్రభుత్వం కేవలం వారి స్వార్థం కోసం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని అన్నారు. 5వ తేదీన కర్నూలులో జరిగే రాయలసీమ గర్జనలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

పాటల పోటీల్లో విజేతలు వీరే..

ప్రజాశక్తి-అద్దంకి

ఘంటసాల మాస్టారు శతజయంతి ఉత్సవాల సందర్భంగా పాటల పోటీలు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన జరిగాయి. ఆపాత మధురాలైన జానపద, సందేశాత్మక, భక్తి, విషాద భరిత, ప్రణయ గీతాలను శనివారం జరిగిన సెమీఫైనల్స్‌లో గాయకులు ఆలపించారు. ట్రాక్స్ ఆధారంగా జరిగిన పోటీలకు గాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చారు. అమ్ము రవికుమార్ హైదరాబాదు, ఎం ప్రశాంతి, హైదరాబాదు, అరుణ, హైదరాబాదు, అన్నంరాజు రమేష్ బాబు, మార్కాపురం రాచపూడి మనోహర్ దర్శి, అన్నమనేని రామస్వామి చీమకుర్తి, దడిగె కోటేశ్వరరావు ఒంగోలు సెమీఫైనల్ పాటల పోటీలో పాల్గొన్నారు. సెమీఫైనల్ విజేతలు మొదటి ప్రైజ్ డి కోటేశ్వరరావు ఒంగోలు, రెండో ప్రైజ్ ఏ రామస్వామి చీమకుర్తి, మూడో ప్రైజ్ రవికుమార్ హైదరాబాద్, నాలుగో ప్రైజ్ అరుణ హైదరాబాద్ గెలుచుకున్నారు. ప్రైజ్ మనీ కింద వరుసగా రూ.3,000, రూ.2,000 రూ.1,000 చొప్పున, మిగిలిన నలుగురికి కన్సొలేషన్ ప్రైజ్ కింద రూ.500 చొప్పున అందజేశారు. 4వ తారీఖు యథావిధిగా సాయంత్రం 4గంటల నుంచి ఫైనల్స్ మాధవస్వామివారి గుడిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నలుగురిని మాత్రమే ఫైనల్‌కు తీసుకుంటామని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.7,000 ద్వితీయ బహుమతి రూ.5,000 తతీయ బహుమతి రూ.3,000, కన్సొలేషన్ ప్రైజ్ కింద ఒకరికి రూ.1,000 రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. 4వ తారీఖున జరిగే పాటల ఫైనల్ పోటీల అనంతరం పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు తొలి కళా పురస్కారాన్ని ప్రముఖ కళాకారుడు, వ్యాఖ్యాత, గాయకులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వారణాసి రఘురామశర్మకు అందజేస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. విజేతలను చిన్ని మురళీకృష్ణ, పసుపులేటి ఆంజనేయులు, గాడేపల్లి దివాకర దత్తు, చుండూరి మురళీసుధాకర్, కలవకొలను అనంతు, లక్కరాజు శ్రీనివాసరావు, ధేనువకొండ సుబ్బయ్య, అంగలకుర్తి ప్రసాదు నగదు బహుమతి, జ్ఞాపిక, మెమెంటో, శాలువా, ప్రశంసా పత్రాలతో గాయకులను సత్కరించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వారణాసి రఘురామశర్మ వ్యవహరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రామరాజు మృతికి నివాళులర్పించిన కృష్ణచైతన్య

ప్రజాశక్తి-పంగులూరు

వైసీపీ పంగులూరు మండల బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు సోదరుడు, బట్రాజు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జ్యోతి మరిది చక్రవరం రామరాజు(40) తిరుపతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన మృతదేహాన్ని శనివారం సాయంత్రం స్వగ్రామమైన బయట మంజులూరు గ్రామానికి తీసుకువచ్చారు. భాస్కర్‌రాజు సోదరులు నలుగురు. అందులో రామరాజు తిరుపతిలో ఉంటూ, టైల్స్ పరిచే కార్మికుడుగా పనిచేస్తున్నాడు. నాలుగు రోజులు క్రితం తిరుపతిలో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనటంతో, రామరాజు తీవ్ర గాయాలపాలయ్యాడు. రామరాజు నడుపుతున్న బైకుపై వెనుక కూర్చున్న బయట మంజులూరు గ్రామానికి చెందిన మరో వ్యక్తి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామరాజు శుక్రవారం చనిపోవడంతో, అక్కడే పోస్టుమార్టం నిర్వహించి శనివారం సాయంత్రం ఇంటికి తీసుకొచ్చారు. రామ రాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రామరాజు పార్థివ దేహాన్ని వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, బాచిన కృష్ణ చైతన్య సందర్శించి..నివాళులర్పించారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి-పంగులూరు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా 90 వేల రూపాయలు విలువచేసే గేదె ఎఔతి చెందింది. పశు పోషణ పైనే ఆధారపడి జీవించే రైతు కుటుంబానికి ఆవేదనను మిగిల్చింది. ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని ముప్పవరం గ్రామంలో శనివారం జరిగింది. ముప్పవరంలోని జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ పక్కన జాగర్లమూడివారి పాలెం సొసైటీ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బాగా కిందకు ఉంది. గ్రామానికి చెందిన రాయపూడి ఆంజనేయులు గేదెలు మేత మేసేందుకు వెళ్లాయి. అక్కడ గేదె ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తు పెంచాలని, గ్రామస్తులు ఎన్నిసార్లు అడిగినా అధికారులు పట్టించుకోలేదని, కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గేదె మరణించిందని, ముప్పవరం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.


వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపుదాం

రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ● ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-రేపల్లె

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా రేపల్లె నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల కమిటీ ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులను దుశ్శాలువలతో సత్కరించి, నూతన వస్త్రాలు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మనమంతా చేయూతనందిం చాలని విజ్ఞప్తి చేశారు. విభిన్న ప్రతిభావంతులు ఏ రంగంలో వున్నా వారిని ప్రోత్సహిం చాలని కోరారు. వికలాంగులు నిరుత్సాహపడొద్దని, విద్యలో రాణిస్తే అనుకున్న లక్ష్యాలు వాటంతట అవే వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కమిటీ ప్రధాన కార్యదర్శి నీలా జోజిబాబు, జిల్లా అధ్యక్షుడు కొమ్మూరు రాధాకృష్ణమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు అద్దంకి అబ్రహాం, ప్రధాన కార్యదర్శి మంచాల స్టాలిన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పంతాని మురళీధరరావు, మాజీ ఎంపిపి విచారపు వీరయ్య, జిల్లా యువత అధ్యక్షుడు ఉప్పాల శ్రీనివాసరావు, జీవీ నాగేశ్వరరావు, జిల్లా బీసి సెల్ ఉపాధ్యక్షుడు కందుల వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు గుర్రం మురహరిరావు, పంతాని సాయికుమార్, ఆలూరి దానియేలు, మాజీ జెడ్పీటిసీ పిట్టు శ్రీనివాసరెడ్డి, లుక్కా గుడారెంకయ్య, దేవగిరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: భవిత విద్యా కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖాధికారి పొన్నం వీర రాఘవరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబునాయక్ హాజరయ్యారు. వీరితోపాటు న్యాయవాదులు షేక్ రఫీ అహమ్మద్, ఎం గృహలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కెవి శ్రీనివాస్, రంగిశెట్టి శ్రీనివాస్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి బాబురావు తదితరులు ప్రసంగించారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ అద్దంకి భవిత కేంద్రం మోడల్ కేంద్రంగా ఉందని, ఉపాధ్యాయుల



విద్యార్థులకు వినికిడి యంత్రాలను అందిస్తున్న అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబునాయక్

పనితీరును ప్రశంసించారు. అనంతరం ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు ఉచితంగా అందించిన ఉపకరణాలు 12 మందికి అందించారు. వినికిడి యంత్రాలు ఆరుగురికి, ఒకరికి ట్రై సైకిల్, వీల్ ఛైర్స్ నలుగురికి, రోలేటర్ ఒకరికి అందించారు. వచ్చిన వారందరికీ తాళ్లూరి బాబూరావు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాస్, పాలపర్తి యోనా తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు భవిత విద్యా వనరుల కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎంవి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా స్థానిక జడ్పిటిసి సభ్యులు భవనం శ్రీలక్ష్మి, భవనం శ్రీనివాస్‌రెడ్డి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. బాపట్ల జిల్లాలో ఇంకొల్లు భవిత కేంద్రం ప్రత్యేకమైనదిగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. శారీరక వైకల్యం కలిగిన పిల్లలకు వీల్



ఉపాధ్యాయుడు ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న మంత్రి నాగార్జున

ఛైర్స్, సిపి ఛైర్స్, పలకలు, పుస్తకాలు, పెన్నులు, చదువుకు ఉపయోగపడే మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్, ఎంపీటీసీ సభ్యులు షేక్ ఆయేషా బుడే, భవిత సెంటర్ రిసోర్స్ ఉపాధ్యాయులు వి వీరయ్య, వి కృష్ణారావు, ఫిజియోథెరపిస్ట్ జి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: శారీరకంగా వైకల్యం ఉన్నప్పటికీ మానసిక ధైర్యంతో ముందుకు వెళ్లాలని పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం కుముదిని సూచించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ పర్చూరు ఆధ్వర్యంలో పర్చూరు భవిత కేంద్రం, నాగులపాలెం బధిర పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కుముద్విని మాట్లాడుతూ 2016న ఈ చట్టం తయారైందని, 2017 నుంచి అమలులోకి వచ్చిందని అన్నారు. వైకల్యం శారీరకంగానే కాని మేధస్సుకు కాదన్నారు. విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన పలు చట్టాలను గురించి విద్యార్థులకు వివరించారు. న్యాయ సహాయం ఎలా పొందాలో వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లా సుభాష్‌బాబు, మండల విద్యాశాఖాధికారి డి నాగేశ్వరరావు, అమ్మా హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు రాయిని తిరుపతిరాయుడు, గొట్టిపాటి శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు కె ఆంజనేయులు, భవిత స్కూలు ప్రధానోపాధ్యాయిని గీతాంజలి పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మండల కేంద్రం భట్టిప్రోలు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది.మండల పరిషత్, మండల విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు మంత్రి చేతులమీదుగా ఉపకారాలు, ఉపకరణాలు అందజేశారు. అద్దేపల్లిలో ప్రత్యేకంగా పనిచేస్తున్న పాఠశాలలో వీరికి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడు చన్నా ఉమహేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మేరి, ఎంపిపి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ రవికిరణ్మయి, ఉప సర్పంచ్ రాంప్రసాద్, నాయకులు పి శ్రీనివాసరావు, చెన్నయ్య, ఎంపి వెంకట్రావు ఉన్నారు.

పంచాయతీలో కొరవడిన పాలన

ప్రజాశక్తి-భట్టిప్రోలు



సిరాజుద్దీన్

గ్రామ పంచాయతీలలో పాలకవర్గం ఏర్పడి రెండు ఏళ్ళు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని టిడిపి నాయకులు ముస్లిం మైనారిటీ వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు సిరాజుద్దీన్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో 16 మంది వార్డు సభ్యులు ఉండగా ముగ్గురు మినహా మిగిలిన వారందరూ అధికార పార్టీకి చెందినవారేనని సర్పంచ్ , సభ్యుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా పాలన కుంటుపడిందని అన్నారు. ముఖ్యంగా రెండేళ్లుగా రెగ్యులర్ కార్యదర్శి లేకపోవటం వల్ల ఇన్‌ఛార్జుల పాలనలో గ్రామం అభివృద్ధికి దూరమయ్యిం దన్నారు. 14,15 ఆర్థిక సంఘం నిధులుతో ఏ ఒక్క వార్డులో సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దీని కారణంగా బోర్డ్ సమావేశాలు కూడా సజావుగా సాగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వటం లేదని వాపోయారు. పంచాయతీలో జరుగుతున్న అవినీతిపై 5వ వార్డు సభ్యురాలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఇటీవల ఉనతాధికారులు విచారణ జరిపి రికార్డులు కూడా స్వాధీన పర్చుకున్నారని పేర్కొన్నారు. వీటన్నిటి దృష్ట్యా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి పంచాయతీలో జరుగుతున్న వ్యవహారంపై చర్యలు చేపట్టి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు.



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ పార్థసారథి

రేపల్లెలో హౌసింగ్ డే

జగనన్న గృహ నిర్మాణాలను సందర్శించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పట్టణంలోని జగనన్న కాలనీలో ఆర్డీవో జగన్నాథం పార్థసారథి హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో స్థానికంగా జగనన్న లే అవుట్లను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళిక సూచించారు. నూతనంగా నిర్మాణాలు చేపట్టిన ఎస్టీ కాలనీ గృహాల నిర్మాణాలను సందర్శించి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.



ఆర్థిక సాయం చేస్తున్న యూత్ నాయకులు

పేద మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఆపదలో ఉన్న వారికి సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన పాలపర్తి వెంకాయమ్మ అనారోగ్యంతో బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స కోసం చేరగా సదరు మహిళకు వైద్యులు ఆపరేషన్ చేశారు. పేదరికంతో మహిళ ఉండడంతో మెరుగైన మందుల ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశామని అధ్యక్షులు గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ సువర్ణరాజు, సభ్యులు కత్తి రాజు, నర్రా గోపి, జంగం దాసు, బోడపాటి మణికంఠ, చల్లా శ్రీకాంత్, కోటికలపూడి జయరాం, కిషోర్, నరాలశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో కోన రఘుపతి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: కోన

ప్రజాశక్తి-కర్లపాలెం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ ఉపసభపతి, బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. శనివారం కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం పంచాయతీ గాంధీనగర్, నక్కలవారిపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతగానో శ్రమిస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చారని అన్నారు. అదే విధంగా జగన్ మోహన్‌రెడ్డిపై ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని అన్నారు. రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా మరింత అభివృద్ధి జరిగిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు, కోకి రాఘవరెడ్డి, పేరాల వెంకట సురేష్, పరమానంద కుమార్, నాదెండ్ల భాను ప్రసాద్, లక్ష్మారెడ్డి, సాగర్, బెనర్జీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాడరేవులో టిడిపి ఇన్‌ఛార్జి కొండయ్య పర్యటన

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శనివారం వాడరేవు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు అంటున్నారని తెలిపారు. టిడిపి హయాంలో మత్స్యకారులకు పడవలు, వలలు కొనుగోలుకు 75 శాతం సబ్సిడీలు అందించే వారని, వైసీపీ ప్రభుత్వంలో 40 శాతం ఇస్తుండగా తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని అన్నారు. వేటపాలెం



ఇదేమి కర్మ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కొండయ్య

అనుమల్ల పేటలో ఇంటింటికీ వెళ్లి ప్రస్తుత ప్రభుత్వంపై అభిప్రాయ సేకరణ కోరగా చంద్ర బాబు పరిపాలన వస్తేనే మేలు జరుగుతుందని తెలిపారన్నారు. వారి చేత కేక్ కట్ చేయించి శాలువాలతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యువత పలువురు పాల్గొన్నారు.

సామాజిక సేవామూర్తి పద్మావతి మృతి

ప్రజాశక్తి-చీరాల

ప్రముఖ ఇంగ్లీషు అధ్యాపకులు, బాపట్ల జిల్లా చీరాల విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల కమిటీ సభ్యులు గంటా అనిల్ కుమార్ మాతృ మూర్తి అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. గంటా అనిల్ చేస్తున్న పలు సేవా కార్య క్రమాల్లో వారి మాతృమూర్తి గంటా పద్మావతి తోడ్పాటును అందిస్తూ అనేక సేవా కార్యక్రమా ల్లో పాల్గొంటున్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు, వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థు



నివాళులు అర్పిస్తున్న ఘంటా అనీల్

లకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఉండేవారు. ˇట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజన

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి కల్పన డిమాండ్ చేశారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల విస్తత స్థాయి సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. పనిచేస్తున్న వారందరినీ కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెనూ ఛార్జీలు రూ.20 కు పెంచాలని మార్చిన మెనూలో హార్ట్ పొంగల్, సాంబార్ బాత్, ఆకుకూర అన్నం తొలగించాలని పెరుగుతున్న ధరల కనుగుణంగా బడ్జెట్ పెంచాలని, మధ్యాహ్న భోజన కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండు చేశారు. సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని హైస్కూల్లో పనిచేస్తున్న వారికి వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల పట్ల రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి స్కూలుకు వంట పాత్రలు తగినన్ని సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. వివిధ రకాల డిమాండ్లతో కూడినటువంటి అర్జీని మండల ఎంఇఒ పెద్దిరాజుకు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు బొప్పరాజు లలితమ్మ షేక్ మౌలా బి మేళం శాంతకుమారి శెట్టి కొండమ్మ సర్పిడి అచ్చమ్మ రేల ఈశ్వరమ్మ రాయల విజయమ్మ ఆర్ లక్ష్మీదేవి కందుల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు


అర్జీ అందజేస్తున్న కార్యదర్శి కల్పన

జాతాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ రైతు సంఘం నిర్వహిస్తున్న జాతా ఈనెల 6వ తేదీన మధ్యాహ్నం దోర్నాల బస్టాండ్‌లో జరిగే సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకట రామిరెడ్డి అన్నారు. ఈనెల 13 నుండి 16 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిసూర్‌లో జరుగు ఎఐకెఎస్ (అఖిల భారత కిసాన్ సభ) రైతు సంఘం 35వ అఖిల భారత మహాసభలు జరగను న్నాయని ఆయన తెలిపారు. డిసెంబర్ 5న తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట అమరుడు దొడ్డి కొమరయ్య స్తూపం (జనగాం) నుండి ప్రారభం అయి డిసెంబర్ 12న కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ (మహాసభల ప్రాంగణం)లో ముగుస్తుందని ఆయన తెలిపారు.. శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాల రైతులతో సమావేశమయ్యారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల మండలంలోని చిన్నదోర్నాల గ్రామంలో రైతు నిలవాలి వ్యవసాయం గెలవాలి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి చిన్న దోర్నాల సర్పంచి గుండారెడ్డి వెంగళ రెడ్డి , పసుపుల వెంకటయ్య ,మారం రెడ్డి రోషి రెడ్డి, గుండారెడ్డి ఆవుల రెడ్డి ,డి ఎం సుభాని, హనుమంతు, రామకష్ణారెడ్డి, చిన్న పుల్లయ్య ,గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి, వెన్న మల్లారెడ్డి ,ఎస్కే కాసింసా రైతులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న వెంకటరామిరెడ్డి

క్రమబద్ధీరణ చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్ క్రమబద్ధీకరణ వెంటనే చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఆయన క్యాంపు కార్యాలయం నందు మార్యదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించి మంత్రి సురేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు గైడెన్స్ ప్రకారం దశల వారీగా స్టాఫ్ నర్సస్ క్రమబద్ధీకరిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకి కట్టుబడి ఉన్నారని అందరినీ దశల వారీగా రెగ్యులర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు శివకష్ణ, ఉపఅధ్యక్షులు తిరుపతయ్య, సత్యవాణి, శోబా రాణి, ప్రేమవాణి, దివ్య పాల్గొన్నారు.

భూ హక్కు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్మే అన్నా

ప్రజాశక్తి-బేస్తవారిపేట

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తమ భూములపై హక్కులు పోందాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బేస్తవారిపేట తహశీల్దార్ కార్యాలయంలో మొదటి విడత వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం పత్రాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా భూ రక్షణ శాశ్వత భూ హక్కు పథకం కింద రైతులకు మేలు చేసే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కె శాంతి, జడ్‌పిటిసి వెంకటరాజు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-పిసిపల్లి

స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో 2020-21సంవత్సరానికి జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ , ప్రజావేదికలను శనివారం నిర్వహించారు. మొత్తం 2157 పనులు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని పంచాయితీలలో పాలకేంద్రం నిర్మాణం కోసమని పనులు చేయకుండానే పంచాయితీరాజ్ ఖాతాలో కొంత నగదు జమ చేసినట్లు ప్రజావేదికలో వెల్లడించారు. ప్రభుత్వం అనేక రకాల పనులకు పనులు చేసిన నెలల తరబడి బిల్లులు రాక ఎదురుచూస్తున్న సమయంలో పాలకేంద్రాల పేరుతో నిర్మాణం చేపట్టకుండా నిధులు కేటాయించి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడంతో అనేక మంది ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో రోడ్ల వెంట నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని డ్వామా పీడీ కె సీనారెడ్డి అన్నారు. కొన్ని చోట్ల ఒకటి రెండు పేర్లు కూలీల హాజరు పట్టిలో లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు ప్రజావేదికలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి ఎస్.మాధవరావు, అంబుడ్స్‌మెన్ మీరావలి, ఎంపిడిఒ డివి.రమణారెడ్డి, ఎపిఒ గడ్డం రాంబాబు, ఎంపిపి ఎ.జఘన్య, జడ్‌పిటిసి ఒకేరెడ్డి, చెరుకూరి సతీష్, బి.కొండారెడ్డి, కోలం లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ప్రతి రైతు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలని మార్కాపురం ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి సూచించారు. శనివారం వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఆంద్రప్రదేశ్ సమీకత సాగునీరు మరియు వ్యవసాయ పరివర్తన పథకం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు విజ్ఞాన రథ యాత్రను ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, జడ్‌పిటిఐసి నారు బాపన రెడ్డి, ఎంఎంసి చైర్మన్ గోలమారి శ్రీనివాసులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణా చెంచిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సంయుక్తంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, అర్ధవీడు మండల వ్యవసాయాధికారి మహమ్మద్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభాకర్

ప్రసాద్ హంతకులను కఠినంగా శిక్షించాలి

కెఎన్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రకాశం జిల్లా కమిటీ అధ్యక్షులు మన్నం ప్రసాద్‌ను చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలని కెఎన్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. 2005 సెప్టెంబర్ 10న ప్రసాద్‌ను కిరాతంగా హత్య చేశారన్నారు. హత్యా ప్రదేశంలో తామే చంపామని నల్లమల నల్లత్రాచు పేరుతో లేఖ వదిలివెళ్లారని, నయీం, అతని అనుచరులని ఉమ్మడి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా నిష్పక్షపాతంగా పోలీసులు వ్యవహరించాలని కోరారు. సమావేశంలో విరసం నేత జి.కల్యాణ్‌రావు, ఓడిపిఆర్ సిహెచ్.సుధాకర్, కెఎన్‌పిఎస్ కె.శ్రీనివాసరావు, ఐఎల్‌పి కె.ప్రశాంత్ పాల్గొన్నారు.

పేదలందరికీ ప్రభుత్వమే గృహాలు నిర్మించి ఇవ్వాలి

వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి - కొత్తపట్నం :

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అలా కాకుంటే ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి గాను రూ.6లక్షలు లబ్ధిదారులనికి కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలోని జగనన్న కాలనీలో ఆంజనేయులుతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పట్టపు ప్రకాశం, సిఐటియు మండల కార్యదర్శి సూర్ని స్వామి రెడ్డి లతో కూడిన బందం పర్యటించింది. ఈ సందర్భంగా స్థానిక పక్కా గహ లబ్ధిదారులతో వారు మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ జగనన్నకాలనీలో లబ్ధిదారులు ఇంటినిర్మాణం చేపట్టకుంటే స్థలం పట్టాని రద్దు చేస్తామని అధికారులు అనడం విచారకరమన్నారు. అందుకు గల కారణాలను విచారించకుండా ఇలా మాట్లాడడం సరికాదని ఆయన తెలిపారు. పెరిగిన ధరల నేపథ్యంలో గృహాలు నిర్మించుకోవడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెరుగుతున్న ధరలను దష్టిలో ఉంచుకొని ఒక్కొక్క లబ్ధిదారునికి రూ. 6లక్షలు చొప్పున నిధులు కేటాయించాలని ఆయన కోరారు. 2021 జనవరిలో జిల్లాలో 1279 ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల కోసం లేఅవుట్లు వేశారని, 1,30,504 మంది ఇళ్ల స్థలాలకు అర్హులని ప్రభుత్వం తెలిపిందని చెప్పారు. ఇళ్ల స్థలాలు కేటాయించిన ప్రాంతాలకు అత్యధిక శాతం ప్రజలు వెళ్లడానికి సిద్ధంగా లేరని, దానికి ప్రధాన కారణం అవి నివాసయోగ్యంగా లేకపోవడం అని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఒకటిన్నర సెంటుతో ఇంటి నిర్మాణం సాధ్యం కాదని, కనీసం మూడు సెంట్లు ఇవ్వాలని, అలాగే అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.


లబ్ధిదారులతో మట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

అన్ని వర్గాలనూ దోపిడీ చేస్తున్నారు

తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

రాష్ట్రంలో అధికార పార్టీ కరెంటు, ఆర్‌టిసి చార్జీలు, ఇంటి పన్ను పెంపు, పెట్రోల్ డీజిల్ ధరలు అధిక రేట్లు, నిత్యవసరాల ధరలు పెంపు, చెత్త పన్ను, అంటూ అన్ని పన్నులు వసూళ్ల చేస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలను దోపిడీ చేస్తున్నారని, ఒక్కసారి అవకాశం అంటే నమ్మి ఓటేసినందుకు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అని కనిగిరి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వేములపాడు గ్రామంలో "ఇదేమి కర్మ" కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన హాజరై ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరిహారం చెల్లించక, అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. రైతులకు కౌలు రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించక రైతులను నట్టేట ముంచిన అసమర్ధ ప్రభుత్వమని ఏద్దవా చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులు లాంటి చట్ట వ్యతిరేక చర్యలతో రాష్ట్రం అతలాకుతల మవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, కుడాలి దశరథ, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర


మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లితిప్పారెడ్డి

ప్రభుత్వ విధానాలతో రైతులపై భారం

ప్రజాశక్తి-కనిగిరి

రైతులపై భారాలు మోపేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఉన్నాయని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి తిప్పారెడ్డి అన్నారు. వ్యవసాయ మోటార్లుకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక ఎన్‌జివో హోంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లుకు మీటర్లు బిగిస్తే ఉచిత విద్యుత్‌కు ఉరివేసినట్లేనని విమర్శించారు. ప్రకృతి వైపరిత్యాలతో పంటలు నష్టపోవటం, అరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దగాచేసేలా వ్యవహరించటం దారుణమన్నారు . రైతులకు అన్యాయం చేసేందుకుచూస్తే ఉద్యమాలు ఉధృతం చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి, సిపిఐ ఎంఎల్ నాయకులు పాలూరి రమణారెడ్డి, నాయకులు జి బాలిరెడ్డి, జిపి రామారావు,బడుగు వెంకటేశ్వర్లు,పి మోహన్ పాల్గొన్నారు.



వధువును ఆశీర్వదిస్తున్న శాసనసభ్యులు బుర్రా

వధువును ఆశీర్వదించిన బుర్రా

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని కె.అగ్రహారం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు యర్ర బోయిన నాగూర్ యాదవ్ తమ్ముడు కుమార్తె నందిని వివాహానికి శాసనసభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ శనివారం హాజరై దంపతులను ఆశీర్వదించారు. దంపతులను ఆశీర్వదించిన వారిలో జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, ఎంపిపి రామన మహాలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, డాక్టర్ పెరుగు మురళీకష్ణ, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం, తాతపూడి దేవసహాయం, వైస్‌ఎంపిపి వై.భారతి, వెంకటేశ్వర్లు, బొబ్బ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

సిరి వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో ఉన్న సిరి వద్ధాశ్రమంలో మార్కాపురం నియోజకవర్గ బిజెపి కార్యవర్గ సభ్యుడు పివి కష్ణారావు కుమారుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని అనాథ వద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పివి కష్ణారావు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలకు ఎవరికి తోచిన విధంగా వారు సహాయసహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా తమకు ఎంతగానో సంతోషంగాఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్ధాశ్రమం నిర్వాహకుడు కొమ్ము డేవిడ్, దాత పివికష్ణారావు, వాసవి, శైలజ, పాల్గొన్నారు.



మన్వితను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే స్వామి

ఎమ్మెల్యే స్వామి ఆశీర్వాదం

ప్రజాశక్తి - జరుగుమల్లి

మండలంలోని నర్సింగోలు గ్రామంలో మద్దినేని హనుమంతరావు కుమార్తె వెంకట సాయి మన్విత ఓణీల వేడుక శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య హాజరై మన్విత చిన్నారి మన్వితను ఆశీర్వదించారు. వీరి వెంట మండల తెలుగు దేశం పార్టీ కన్వీనరు పోకూరి రవీంద్ర బాబు, కామేపల్లి మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు, నర్సింగోలు మాజీ సర్పంచి పాతూరి కోటేశ్వరరావు, టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు ఎనిమిరెడ్డి రమేష్ రెడ్డి, ఉన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి నిల్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఐనముక్కల, జమ్మిదోర్నాల, దోర్నాల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ప్రజలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏరువ మల్లిఖార్జునరెడ్డి, మాబు, వెంగళరెడ్డి, శేషాద్రి, మల్లయ్య, కాశయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి భాగ్యలక్ష్మి, ఎంపిడిఓ జి శ్రీకష్ణ, ఇఓఆర్‌డి కె రాజశేఖర్, హబీబుల్లా బేగ్ సంస్థ ఛైర్మన్ కరిముల్లా బేగ్, మండల సిడిపిఒ సుధా మాధురి, న్యాయవాదులు రమణకిషోర్, బి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ సిబ్బంది సీఆర్పీలు కిరణ్మయి, కుమార్, హెచ్‌ఎం నాగరాజు, భవిత కేంద్ర సిబ్బంది.. ఐ ఈ ఆర్ పి లు శ్రీ కె. గోపాలకష్ణయ్య, పాల్గొన్నారు. **తర్లుపాడు :** తర్లుపాడు గ్రామంలోని భవిత దివ్యాంగుల పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, ఎంఇఓ డి.సుజాత, చేతుల శ్రీనివాసులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాధవి, అల్లూరయ్య, ఎపిఎం పిచ్చయ్య, కో ఆప్షన్ సభ్యుడు అక్బర్‌వలి, నెహ్రూ యూత్ అధ్యక్షుడు పుల్లయ్య పాల్గొన్నారు. **దొనకొండ:** స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాసు ఐఆర్ఇటి ఉషా, వికలాంగులు పాల్గొన్నారు. మండలంలోని వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని మండల అధ్యక్షుడు బచ్చలకూరి



పొదిలిలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి

చిన్నకాశయ్య ఆధ్వర్యంలో ఎంపిడిఓ వసంతరావునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బచ్చలకూరి చిన్నకాశయ్య, వెంకటయ్య, దగ్గుల బ్రహ్మానందరెడ్డి, మరియదాసు, నిరీక్షణబాబు, ప్రసాద్, నాగయ్య, సుధాకర్ తదితరులున్నారు. **పెద్దదోర్నాల:** దోర్నాల మండల పరిధిలో ఆర్‌డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ముందుగా ర్యాలీ నిర్వహించారు. ఆర్‌టిడి ఆఫీసులో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.**త్రిపురాంతకం :** త్రిపురాంతకం మండలంలోని భవిత సెంటర్ నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవం శనివారం మండల విద్యాశాఖాధికారి కె.తులసి మల్లిఖార్జున నాయక్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంకణాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి పోన్న వెంకటలక్ష్మి, వైస్ సర్పంచి కష్ణా రెడ్డి, ఎంపిటిసి రిబ్కా రాణి , ఎంపిపి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అచ్చయ, ఉపాధ్యాయులు బాల విజయ,రవీంద్ర పాల్గొన్నారు. **శింగరాయకొండ :** శింగరాయకొండ మండల ప్రాథమిక పాఠశాల (ఆర్ ఎస్)పాఠశాల ప్రాంగణంలో ఉన్న భవిత విధ్యాకేంద్రములో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము శనివారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమములో ఆర్టీసీ కండక్టర్ కె. బ్రహ్మయ్య,లైన్ ఇన్స్పెక్టర్ పి సురేష్, కష్ణయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.రమాదేవి, షేక్ షకీలా, ఐ.ఈ.ఆర్ టి.టీచర్లు డి. వి.శోభారాణి, వెంకట రెడ్డి,అగ్రిబోయిన రాంబాబు పాల్గొన్నారు. **దరిశి:** ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు చేయుతనివ్వాలని సీనియర్ సివిల్ జడ్జి జివిఎల్‌వి ప్రసాద్ ఆన్నారు. శనివారం స్దానిక భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను సమాజంలో, విద్యాలయాలలో అందరిలా ఒకరిగా చూడాలని ఎవరిపట్ల వివక్షత చూపకూడదన్నారు ఈకార్యక్రమంలో ఎంఇఓ కాకర్ల రఘురామయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి. వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మధు, పెద్దిరాజు, న్యాయవాదులు సుబ్బారెడ్డి, రామాంజనేయులు, సురేష్, బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు సుబ్రమణ్యం, శ్రీనివాసులు, వాలంటర్ లీలావతి, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి..

కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-టంగుటూరు

వికేంద్రీకరణతోనే పూర్తిస్థాయిలో అభివద్ధి సాధిస్తుందని కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక కొండపి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమరావతి, విశాఖపట్నం, కర్నూలు అన్ని ప్రాంతాలు సమానంగా అభివద్ధి సాధించాలని, దూరదష్టితో మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈనెల 5వ తేదీన నిర్వహించనున్న రాయలసీమ గర్జనకు నియోజకవర్గంలోని ప్రజలందరూ హాజరై వికేంద్రీకరణకు మద్దతు ప్రకటించాలని అదేవిధంగా ఈనెల 7వ తేదీన విజయవాడలో జరగబోయే జయహో బీసీ మహాసభకు కొండపి నియోజకవర్గంలోని బీసీలందరూ పార్టీలక తీతంగా హాజరై జయప్రదం చేయాలని అయన పిలుప నిచ్చారు. గత ప్రభుత్వంలో కుల వత్తులకే పరిమితమైన బీసీలను సీఎం విద్యా పరంగా ఎంతో ప్రోత్సాహాన్నిచ్చి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న వరికూటి

అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టా న్నారు. తొలుత "రాయలసీమ గర్జన", "జయహో బీసీ మహాసభ" పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి వరికూటి అశోక్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఎఎంసి మాజీ వైస్ ఛైర్మన్ చింతపల్లి హరిబాబు, శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానం పాలకవర్గం ఛైర్మన్ గొల్లపూడి సునీత, బీసీ నాయకులు ల్యాబ్ రమణయ్య, తన్నీరు వీరనారాయణ, టంగుటూరి రామకష్ణ, నాయకులు మెదరమెట్ల భరత్ రెడ్డి, చక్కా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది. ఓటు హక్కు కోసం 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారిణి సరళా వందనం అన్నారు. శనివారం యర్రగొండపాలెం మండలంలోని గురిజేపల్లి, బోయలపల్లి, యర్రగొండపాలెంలలో నిర్వహిం చిన ఓటర్ల నమోదు ప్రత్యేక క్యాంపెయిన్‌ను పరిశీలిం చారు. సిబ్బందితో మాట్లాడారు. అనంతరం యర్రగొండ పాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల డిటి సువర్ణ, సూపరింటిండెంట్ ప్రసాద్, ఆర్‌ఐ, విఆర్వోలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దదోర్నాల:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.షేక్షావలి, అధ్యాపకులు ఏనుగుల రవికుమార్, చిట్యాల రమణారెడ్డి, వి.హార్లీ జయరాజ్, సిహెచ్ కష్ణారెడ్డి, బొటుకు ఎల్లారావు, పి రాజేష్, రోహిణి, కే రాజేశ్వరి, ఎన్ వి నాగలక్ష్మి, ఏ లక్ష్మీ ప్రసన్న , కళాశాల జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సాగర్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.**మద్దిపాడు:** ప్రతి విద్యార్థి



యర్రగొండపాలెంలో సిబ్బందికి సూచనలిస్తున్న ప్రత్యేకాధికారి

ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ జె లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓటు నమోదు, ఓటుకు ఆధార్ లింక్ కోసం ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని, గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ. చంద్రశేఖర్. ఆర్ఐ వెంకటేశ్వర్లు, విఆర్ఓ రమణ మూర్తి, పాఠశాల హెచ్‌ఎం ఎన్. వి. నరసింహారావు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక

ప్రజాశక్తి - గిద్దలూరు

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కొమరోలు మండలం అల్లీనగరం పంచాయతీకి చెందిన 25 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వారికి అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరినవారిలో నక్కా కరెంట్ పుల్లయ్య, ఆవులమంద వెంకటేశ్వర్లు, సోమనబోయిన చిన్నన్న, బాల గురప్ప, చలవర్తి రసూలయ్య, స్వర్ణ ప్రవీణ్, మోటాపోతుల కిరణ్ , సోమనబోయిన బాలయ్య, ఉన్నారు.

లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, బండికి సంబంధిత పత్రాలు తమ వెంట తీసుకురావాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. జిల్లా ఎస్‌పి మల్లికాగర్గ్ ఆదేశాల మేరకు నోయాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని త్రిపురాంతకం, కొలుకుల రహదారులలో వాహనాలు ఆపి తనిఖీలు చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, కాగితాలు లేనివారికి ఈ చలానాలు విధించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కోటయ్య పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమఫలాలు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తెలిపారు శనివారం నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో ఒకటవ సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా విద్యకు చేయూతనందించడంతో పాటు, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోయిహనుమయ్యా, కాట్రగడ్డ శ్రీనివాసరావు, సర్పంచి బత్తుల రవీణ, కొండయ్య, ఎస్సీ సెల్ నాయకులు ఆదియ్య, రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కొలకలూరు విజయ్ కుమార్, పాల్గొన్నారు

మలినేని కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మలినేని లక్ష్మయ్య కళాశాలలోని మొదటి సంవత్సరం ఎంసిఎ, ఎంబిఎ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మలినేని గ్రూప్ అఫ్ కాలేజెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.జయలక్ష్మి, మలినేని లక్షయ్య ఎంబీఏ కాలేజీ ప్రిన్సిపల్ రాచకొండ శ్రీనివాసరావు, మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఏ.జి.కే మూర్తి మాట్లాడారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

చరిత్రపై అవగాహన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బిఎఆర్‌టిపి జూనియర్ కళాశాల, ఆక్స్‌ఫర్డ్ హైస్కూలులో విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ అవగాహన కల్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ బి రత్నకుమారి, ఆక్స్‌ఫర్డ్ హైస్కూలు ప్రిన్సిపాల్ పఠాన్ షాఫియా, రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, భవనం రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పర్చూరు

ఈనెల 7వ తేదీన జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పర్చూరు నియోజకవర్గ బిసి నాయకుడు యద్దనపూడి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. పర్చూరు మండలం చెరుకూరులో శనివారం జరిగిన జయహో బిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. బిసిలను సమాజానికి వెన్నెముకగా అభివృద్ధి చేస్తానని ఎన్నికలకు ముందు 2019 ఫిబ్రవరి 17న ఏలూరులో నిర్వహించిన బిసి గర్జనలో ప్రతిపక్ష నేత హోదాలో సీఎం జగన్ హామీ నిచ్చారని, అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేని విధంగా 25 మందితో కూడిన మంత్రివర్గంలో బిసి సామాజిక వర్గానికి చెందిన 10 మందికి స్థానం కల్పించారన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ – గ్రామీణాభివృద్ధి పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్యం వంటి అత్యంత కీలకమైన శాఖలు బిసి లకు అప్పగించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాసనసభ స్పీకర్‌గా బిసి వర్గానికి చెందిన తమ్మినేని సీతారాంకు అవకాశం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చాక వైసిపికి 8 రాజ్యసభ స్థానాలు దక్కితే అందులో 4 సీట్లు బిసిలకే ఇచ్చారన్నారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై చంద్రబాబు టిడిపి నేతలతో హైకోర్టులో సవాలు చేయడంతో అవి 24 శాతానికి తగ్గిపోయాయన్నారు. సీఎం జగన్ ఆ మేరకు సర్పంచ్‌లు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్, కార్పొరేషన్ మేయర్లుగా సింహభాగం బిసి వర్గాల వారినే నియమించారన్నారు. బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను నియమించారన్నారు. బిసి సామాజిక వర్గాల కోసం 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో ఇప్పటి వరకు రూ.1,77,585.51 కోట్లను పేదల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఇందులో బిసి వర్గాలకే రూ.85,915.06 కోట్లు దక్కాయి. పరిపాలన భాగస్వామ్యం కల్పించటం, ఆర్థికంగా చేయూత, ఉన్నత విద్యావంతులుగా బిసిలను తీర్చిదిద్దడం ద్వారా బిసి వర్గాల సామాజిక సాధికారతకు సీఎం జగన్ బాటలు వేశారన్నారు. వెనుకబడిన వర్గాల ప్రజలకు మరింత భరోసా ఇవ్వడానికి నవంబర్ 7న విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో "జయహో బిసి" పేరుతో మహాసభను బిసి మంత్రులు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కటారి అప్పారావు, చెరుకూరు ఉప సర్పంచ్ గడ్డం గోపి, కొమ్మనబోయిన వాసు, యద్ద మోహనరావు, బండారు శ్రీను, కొండపాటురి సూరి, యార్రకుల కలేషా, షేక్ హనీఫ్, అంగిరేకుల నాగరాజు, కారుమూడి వెంకట్రావు, యద్ద రాంబాబు, షేక్ షరీఫ్, కారుమూడి కిషోర్, కొమ్మనబోయిన శివ, పాలేరు రాజేష్, పాలేరు హరికష్ణ, గడ్డం గంగయ్య, జక్కుల చెన్నరావు, కొమ్మనబోయిన శేషయ్య, కొమ్మనబోయిన శ్రీను, మోదుగుల భాస్కర్ పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రేపల్లె

భవన నిర్మాణ కార్మిక సంఘం బాపట్ల జిల్లా మహాసభ సందర్భంగా రేపు రేపల్లెలో జరిగే బహిరంగ సభకి తరలిరావాలని ఆ సంఘం నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికుల సమస్యల మీద చర్చలు జరిపి నూతన నాయకత్వం ఏర్పాటు కోసం జిల్లా ఏర్పడినా తర్వాత ప్రథమ మహాసభ రేపల్లెలో సీతారామయ్య కల్యాణ మండపంలో డిసెంబర్ 4వ తేదీ ఉదయం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 3.00 గంటలకు నెహ్రూ బొమ్మ సెంటర్లో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావులు హాజరు కానున్నారు. దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు ద్వారా భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని సాధించుకొంటే రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను పక్కకు మళ్లించి, భవన నిర్మాణ కార్మికులు సెస్ మీద వచ్చే డబ్బులు కార్మికులు ప్రమాదాలు జరిగి కాళ్ళు, చేతులు విరిగి చనిపోతే ఆ డబ్బులు కార్మికులకు ఇవ్వకుండా సంక్షేమ బోర్డుని నిర్వీర్యం చేస్తోందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు జి ధర్మరాజు మాట్లాడుతూ నిత్యం ప్రమాదాల సుడిగుండంలో ఉండే భవన నిర్మాణ రంగంలో ఉన్న తాపీ వర్కర్లు, సెంట్రింగ్, కార్పెంటర్స్, ఎలక్ట్రీషియన్స్, పెయింటర్స్, రాడ్ బిల్డర్, ప్లంబర్, ముఠా తదితర నిర్మాణ రంగంలోని కార్మికులు రేపల్లెలో జరిగే భవన నిర్మాణ కార్మికుల మహాసభను జయప్రదం చేయాలని కోరారు. రేపల్లె నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ ధర్మరాజు, సిఐటియు నాయకులు ఆర్ భిక్షాలు, కె ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి..

పిఎంసి చైర్మన్ దుడ్డు మధుబాబు

ప్రజాశక్తి-చీరాల

స్కూల్‌లో ఉన్న ప్రధాన సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా ముందుకు వెళతామని పిఎం సి చైర్మన్ దుడ్డు మధుబాబు అన్నారు. శనివారం ఈపురిపాలెం స్ట్రెయిట్ కట్ట కాలవ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో తల్లిదండ్రుల పర్యవేక్షణ కమిటీ సమావేశం ప్రిన్సిపల్ సరళ అధ్యక్షతన జరిగింది. అజెండా లోనీ ఎఫ్ఎ 1 ఫలితాలు, ఎస్ఏ 1 పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయడం, విద్యార్థుల హాజరు, స్కూల్ ప్రాంగణంలో సైకిల్ స్టాండ్ ఏర్పాటు, కిచెన్ షెడ్ ఏర్పాటు గురించి, విద్యార్థుల ఐడీ కార్డుల గురించి, అదనపు తరగతి గదులు అవసరం గురించి చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ దుడ్డు మధుబాబు మాట్లాడుతూ ప్రిన్సిపల్ సరళ ప్రతిపాదించిన అంశాలపై చర్చించారు. ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని క్రమశిక్షణతో విద్యలో ముందుకు నడిపించిన తీరు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శామ్యూల్, డానియేల్, కమిటీ సభ్యులు పద్మావతి, రవికుమార్, కోటేశ్వరావు, సుజాత, శివలీల తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పంగులూరు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అండర్-19 విభాగంలో, క్రీడాకారులను ఎంపిక చేసినట్లు, జూనియర్ కళాశాల క్రీడా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం ఆదినారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో స్థానిక మా గుంట సుబ్బరామిరెడ్డి, మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో, శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యార్థులకు ఖో-ఖో క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికలో రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, ఎస్ఆర్ఆర్ ఖో-ఖో అకాడమీ కోచ్ డిఎల్ రెడ్డి, డ్రీమ్స్ జూనియర్ కళాశాల పూసపాడు పీడి కె ప్రసాద్, సీనియర్ జాతీయ ఖోఖో క్రీడాకారుడు ఏ శివనాగిరెడ్డి, పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో అండర్-19 విభాగంలో పాల్గొంటారని, ప్రకాశం జిల్లా జూనియర్ కళాశాల క్రీడా ఫెడరేషన్ కార్యదర్శి ఎం ఆదినారాయణ తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు

ఈ పోటీలకు పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన ఎం మంత్రు నాయక్, ఎన్ షాలోన్ రాజు, సిహెచ్ నాగరాజు, జి లక్ష్మి జీవన్ కుమార్, పి గోపీనాథ్, కె వెంకటరావు, బివి కృష్ణారెడ్డి, జి నాని, సిహెచ్ అభినాష్, పి గోపి, కే వినయ్, ఎం పవన్, టి శేషాద్రి, ఆర్ నాగార్జున, ఐ ఏలియా, ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన యు ఐసాక్, పూసపాడులోని డ్రీమ్స్ జూనియర్ కళాశాలకు చెందిన ఏపి వెంకట సుబ్బారావు, యు సాయి లక్ష్మణ్ ఎంపికయ్యారు.

చదువులను నిర్లక్ష్యం చేయొద్దు

సోషల్ వెల్ఫేర్ జేడీ శ్రీనివాసన్

ప్రజాశక్తి-చీరాల

సమాజంలో ప్రతి ఒక్కరికీ చదువుతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, చదువుని ఎలాంటి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అంకినీడు సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని, దాతలు అందిస్తున్న తోడ్పాటుని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనేకమంది గొప్ప వ్యక్తులు ప్రభుత్వ హాస్టల్స్ నుంచే ఎదిగారని, అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును ఇచ్చేందుకు తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. అందులో భాగంగానే వివిధ కార్యక్రమాలతో వారి మేధస్సుకు మరింత పదును పెడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సవాళ్లను అధిగమించి అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జాయింట్ ఐజి టి సరోజ, ఎఎస్‌డబ్ల్యూ యువస్వరూప, లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్, అమరనేని ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చెరుకూరులో కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-పర్చూరు

ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలుపై డయల్ యువర్ జెసి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుపై రైతుల సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ జాయింట్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెసి కె శ్రీనివాసులు తెలిపారు. ధాన్యం అమ్మకాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే 08643297017 నెంబరుకు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని జెసి తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-చీరాల

చీరాల ఇంజనీరింగ్ కళాశాలలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో శనివారం సాయంత్రం ముందస్తు క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ టి శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమని, దాని ద్వారానే మనిషి సన్మార్గంలో నడవగలుగుతారని తెలిపారు. అనంతరం సీఈసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్‌తో కలిసి కేక్ కత్తిరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి టి సరోజ, ఎఎస్‌డబ్ల్యూ యువస్వరూప, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి-చెరుకుపల్లి

విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్నప్రసాద్ అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శనివారం చెరుకుపల్లిలోని భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ట్రై సైకిళ్లు అందజేశారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని, వారికి కల్పించే రిజర్వేషన్ల ద్వారా వారి అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ బి శ్రీనివాసరావు, ఎంఈఓ టి నవీన్ కుమార్ తదితరులు పాల్గొని ఏడుగురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఎస్‌సి, ఎస్‌టి గజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం బాపట్ల జిల్లా డ్వామా కార్యాలయ ఆవరణలో శనివారం జరిగింది. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎమ్ సునీల్ కుమార్ పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా ఎస్‌సి, ఎస్‌టి గజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సలహాదారుగా బాపట్ల ఆర్‌డిఓ జి రవీంద్ర, గౌరవ అధ్యక్షునిగా డిఆర్‌డిఏ పీడీ బి అర్జునరావు, అధ్యక్షునిగా డ్వామా పీడీ వై శంకర్ నాయక్ ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా డాక్టర్ ఎమ్ కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎమ్ రవీంద్ర, ట్రెజరర్‌గా డాక్టర్ ఎ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ సువార్త, ఆదాం బాబు, అడిషనల్ జాయింట్ సెక్రెటరీలుగా ఎస్ రాజేష్, డాక్టర్ ఎస్ సాహిత్య, జాయింట్ సెక్రెటరీగా డిఎస్‌ఓ విలియమ్స్ ఎన్నికయ్యారు.

3,4 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్

ప్రజాశక్తి-రేపల్లె

బాపట్ల జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2023 క్వాలిఫైతో నూతన ఓటర్ల నమోదుకు, మరణించిన ఓటర్లను గుర్తించి తొలగించేందుకు శనివారం ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించామని ఆర్డిఓ జగన్నాథం పార్థసారథి తెలిపారు. జాబితా పరిశీలన కోసం స్పెషల్ క్యాంపెయిన్ ఉన్న నేపథ్యంలో బిఎల్ఓలు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌లో జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

భవిత కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఎంఇఓ నిరంజన్ అన్నారు. శనివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బాపట్ల భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఎంపిపి హరిబాబు హాజరయ్యారు. కార్యక్రమంలో గణేష్, ప్రసన్న, చందన, వెంకట్, ఫిజియో థెరపిస్ట్ శ్రీధర్ పాల్గొన్నారు.

నెల రోజుల్లో

పూర్తిస్థాయిలో ట్రామాకేర్ సేవలు

రోడ్ సేఫ్టీ సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు సర్వజన ఆసుపత్రిలో 30 రోజుల్లోగా పూర్తి స్థాయిలో ట్రామాకేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన కలెక్టరేట్ లో శనివారం జరిగింది. రోడ్డు ప్రమాద బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉన్న సేవలపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. గతంలో జిజిహెచ్‌లోని ట్రామాకేర్ సెంటర్లో ఉన్న పరికరాలను ఆసుపత్రిలోని ఇతర విభాగాలకు తరలించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని, యంత్రాలను ట్రామాకేర్ విభాగంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ట్రామాకేర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, నెంబర్‌ను అన్ని 108 వాహనాలలో అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఐ-రాడ్ యాప్ ద్వారా పోలీసులు, వైద్య సిబ్బంది సమర్ధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరుగకుండా రోడ్లను విశాలంగా ఉంచాలని, ఈ క్రమంలో ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో డి.టి.సి. కష్ణవేణి, పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణీ. జిజిహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు, 108 సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధంగా వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'కాఫీ విత్ కలెక్టర్' కార్యక్రమంలో విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. విద్యార్థుల అభిరుచులు, వారి కుటుంబ నేపథ్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్ఫూర్తిని నింపే పుస్తకాలను కలెక్టరు స్వయంగా సంతకం చేసి.. వారికి అందించారు. కార్యక్రమంలో డిఇఒ బి.విజయ భాస్కర్, హెచ్‌సిఎం హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరం

వ్యవసాయంలో మెళకువలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ సూచించారు. ఈ దిశగా గుంటూరులోని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహనా కార్యక్రమానికి జిల్లా నుంచి రైతులతో వెళుతున్న బస్సుకు శనివారం కలెక్టరేట్‌లో ఆయన జెండా ఊపి.. రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారతీయ స్టేట్ బ్యాంకు వ్యక్తిగత ప్రమాద బీమా ఒక కుటుంబానికి అండగా నిలిచింది. రూ.1000తో తీసుకున్న వ్యక్తిగత బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి భారతీయ స్టేట్ బ్యాంకు రూ.20 లక్షలు బీమా పరిహారాన్ని అందించింది. అద్దంకి పట్టణానికి చెందిన తుమ్మల శ్రీరామమూర్తి వెయ్యి రూపాయలతో స్టేట్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారు. అద్దంకిలోని అగ్నిమాపక శాఖలో పనిచేసే శ్రీరామ్‌మూర్తి ప్రమాదవశాత్తూ మరణించారు. దీంతో ఆ కుటుంబానికి బీమా పరిహారంలో స్టేట్‌బ్యాంకు 20 లక్షల రూపాయల చెక్కును అందించారు. ఒంగోలులోని భారతీయ స్టేట్ బ్యాంకు రీజినల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాలసీదారు శ్రీరామమూర్తి భార్య అనితకుమారికి బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం రూ.20 లక్షల రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకట్రావు, చీఫ్ మేనేజర్లు పి.వి.ప్రసాద్, కె.జానకి రామయ్య, కర్నూల్ రోడ్డు బ్రాంచ్ మేనేజర్ సురేష్ కుమార్, ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఒంగోలు రీజియన్ ఇన్‌చార్జి కె. ప్రసాద్, శిరీష పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు పరుపులు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక సంతపేట వికలాంగుల వసతి గృహం విద్యార్థులకు సచివాలయ ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు శనివారం పరుపులు పంపిణీ చేశారు. చలికాలంలో వారి అవసరాన్ని గుర్తించి పరుపులు పంపిణీ చేసిన సచివాలయ ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టుటౌన్ ఎస్సై సాంబశివరావు, వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



అయ్యప్ప మండపం వద్ద పూజలు చేస్తున్న శిద్దా కుటుంబసభ్యులు

'శిద్దా' నివాసంలో

ఘనంగా అయ్యప్ప పడిభజన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతుల నివాసంలో అయ్యప్ప, దుర్గామాతల పడి భజన కార్య క్రమం వైభవంగా జరిగింది. శనివారం ఒం గోలులోని ఆయన నివాసంలో సుందరంగా విశేష పూలతో అలంకరించిన అయ్యప్ప మండపంలో విశేష పూజలు నిర్వహించారు. యువ నాయకులు శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు, మన్యం ఫణి కుమార్, సునీత దంపతులు సమక్షంలో వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భారీస్థాయిలో అన్నదానం నిర్వహించారు. అఖండ జ్యోతిని వెలిగించారు. కార్యక్రమాలలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసులరెడ్డి, కరణం బలరామకృష్ణమూర్తి, కర ణం వెంకటేష్, కృష్ణసాయి గ్రానైట్ అధినేతలు శిద్దా వెంకటేశ్వరరావు, హను మంతరావు, భరత్, ఆపిల్ గ్రానైట్ అధినేత సూర్యప్రకాశరావు, వాసవి గ్రానై ట్స్ వెంక టేశ్వరరావు, శ్రీనివాసరావు, సుధాకర్, సురేష్, బాలాజీ, శ్రీనివాస రావు, జ్యోతి గ్రానైట్ సిఈఓ శివరామ్, గోల్డెన్ గ్రానైట్ జిఎం గిరిబాబు పాల్గొన్నారు.

పోటాపోటీగా..



వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అటు అధికార వైసిపి, ఇటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు తమ శ్రేణులను సమాయత్తం చేస్తూ.. నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యక్రమాలను రూపొందించాయి. రెండు పార్టీలూ పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. గడపగడపకూ.. కార్యక్రమంలో భాగంగా వైసిపి ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జులు సచివాలయాల వారీగా పర్యటనలు చేస్తున్నారు. సిఎం జగన్ నిర్దేశించిన విధంగా గడపగడపకూ తిరగాల్సి ఉంది. 90 శాతం గృహాలు తిరిగితేనే ఆ సచివాలయా నికి రూ.20 లక్షల మేర అభివృద్ధి నిధులు మంజూరవుతాయి. తిరగకపోతే నిధులు రావు. రానున్న ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ అడగాలంటే 'గడపగడపకూ..' పరీక్షలో ఉత్తీర్ణులవ్వాలి. దీంతో తమకు ఇష్టం లేకున్నా కొందరు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు ఇంటింటికీ తిరుగుతున్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా మొన్నటి వరకు 'బాదుడే బాదుడు' పేరుతో కార్యక్రమాలు నిర్వహించగా.. ఇప్పుడు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' అనే కార్యక్రమంతో సరికొత్త ఆందోళనకు శ్రీకారం చుట్టారు.

బాపట్ల, ప్రకాశం ఉభయ జిల్లాల్లోనూ ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అక్రమ లేఔట్స్ వెలుస్తున్నాయి. బాపట్ల జిల్లాలోనే 241 అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎలాంటి పర్యవేక్షణ లేని కారణంగా నూతనంగా అందుబాటులోకి వచ్చిన బైపాస్ రోడ్లకు ఇరువైపులా, సముద్రతీరం వెంబడి వందల ఎకరాల్లో అక్రమ లేఔట్స్ వెలుస్తున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. అక్రమ లే ఔట్స్ వేస్తున్న వారిలో అధిక శాతం అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతో రియల్ ఎస్టేట్‌దారులదే ఇష్టారాజ్యమవుతోంది. బాపట్ల జిల్లాలో 880 లేఔట్స్ భూముల రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తులు వచ్చాయంటే ఎంత భారీస్థాయిలో వెంచర్లు, లే ఔట్స్ వేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. తమ పరిధిలో ఉన్న లే ఔట్స్‌ను తహశీల్దార్లు స్వయంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ పదేపదే చెబుతున్నా.. అవి ఆచరణకు నోచుకోవడం లేదు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి.. అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ సామాన్యులకు వైద్యసేవలు సక్రమంగా అందుతున్న పరిస్థితి కనించడం లేదు. గర్భిణులు, కిశోర బాలికలలో రక్తహీనత, పోషణ లోపం నివారణ చర్యలు తగిన ఫలితం ఇవ్వడం లేదు. మాతాశిశు మరణాలు అధికంగానే నమోదవుతున్నాయి. బాపట్ల జిల్లాలో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో 50 వేల మంది బిపితో, మరో 40 వేల మంది చక్కెర వ్యాధితో బాధపడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. 3,665 మంది కిశోర బాలికలలో రక్తహీనత, పోషణ లోపం ఉన్నట్లు గుర్తించారు. ఇవి అధికారిక లెక్కలే.. కానీ వాస్తవంలో ఈ సంఖ్య చాలా ఎక్కువ ఉంటుందని తెలుస్తోంది. ముఖ్యంగా గర్భిణులలో రక్తహీనత అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు. పలు పిహెచ్‌సిల పరిధిలో మాతృమరణాలు కూడా నమోదు కావడం బాధాకరమైన విషయం. భ్రూణ హత్యలు ఎక్కువగానే ఉన్నాయి. గర్భంలో ఉంది ఆడబిడ్డ అని స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ చేసుకొని అర్ధాంతరంగా చంపేస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో వెలుగుచూశాయి. స్కానింగ్ కేంద్రాలపై నిఘా పెట్టాల్సి ఉంది.

డిసెంబరు మొదటి వారం నుంచి ధాన్యం కొనుగోలు మొదలవుతుంది. బాపట్ల జిల్లాలో ఈ ఖరీఫ్‌లో సుమారుగా 5.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు ఉత్పత్తి చేస్తుండగా, ప్రజా అవసరాలను మినహాయించి ప్రాథమికంగా 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ, ఆర్.బి.కె.ల ద్వారా కొనుగోలు చేయనున్నారు. సాధారణ రకం క్వింటా ధాన్యం ధర రూ 2,040గా, గ్రేడ్-ఏ రకం ధాన్యం క్వింటా ధర రూ.2,060గా ప్రభుత్వం నిర్ణయించింది. బాపట్ల జిల్లాలో 89 రైస్ మిల్లులు ఉండగా, 79 మిల్లులు ద్వారా, ముందుగా గుర్తించిన 153 రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం సేకరణ జరపనున్నారు. అయితే గతేడాది ధాన్యం అమ్మకాలకు సంబంధించి రైతులకు చెప్పిన విధంగా నగదు చెల్లింపులు జరగలేదు. ఇప్పటికి రూ.13 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. రవాణా, గోతాల సరఫరాలో ఇబ్బందులు అలాగే ఉన్నాయి. రైతులు తమ ధాన్యం అమ్ముకోవడం కోసం చాలా వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. కాగా ధాన్యం కొనుగోలు అనంతరం రవాణా కోసం వాహనాలు గుర్తించామని, హమాలీలను సిద్ధం చేశామని, రైతులకు నష్టం లేకుండా గ్రామాలలో ఏ ప్రాంతంలో ఎలాంటి రకం ధాన్యం పండుతుందో.. వాటి ఆధారంగా ధాన్యం కొనుగోలు సులువుగా చేపట్టడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించామని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ ఆచరణలో అమలయ్యేలా చూడాల్సి ఉంది.

పేదలకు చేరవలసిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ నుంచి అక్రమంగా దారిమళ్లిన 284 క్వింటాళ్ల రేషన్ బియ్యంను అక్రమార్కులు దారి మళ్లించడంతో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ నుంచి చౌకదుకాణాలకు చేరవలసిన 284 క్వింటాళ్ల రేషన్ బియ్యంను అక్రమంగా దారి మళ్లించారు. అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ ఇన్‌ఛార్జి మరికొందరు కలిసి చౌక ధరల దుకాణంకు రేషన్ బియ్యం చేరకుండా అక్రమంగా దారిమళ్లించి నల్ల బజారుకు తరలించారు. పౌర సరఫరాలశాఖకు చెందిన అద్దంకి గోదాములో జరిగిన అవినీతిపై స్పందించిన జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో రుజువు కావడంతో అద్దంకి గోదాము ఇన్‌ఛార్జ్‌తో పాటు ఉప తహశీల్దార్ షేక్ అహమ్మద్ షఫీని సస్పెండ్ చేశారు. గోదాము డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను, గోదాములో అక్రమాలకు పాల్పడిన హమాలీలను తొలగించారు.

- బాపట్ల జిల్లా